నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 19 మే 2024 పేజీలు 8
గుంటూరు పల్నాడు

- వైసీపీ మీద బెట్టింగ్ ఎక్కువైందా?
- గెలుపు, మెజార్టీ పై బెట్టింగులు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో. కోట్ల పందేలు



సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ ఘట్టం పూర్తయింది. ఓటర్ల తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమై ఉంది. ఓటు అనే ఆయుధంతో అభ్యర్థుల నోసట ఓటర్లు వాళ్ళ జాతకాలు రాశారు. గెలుపు ఓటములను పోలింగ్ బూతుల వారిగా లెక్కలు వేసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. వైకాపా, తెదేపా నేతలు ఉమ్మడి గుంటూరు జిల్లాలో పెద్ద ఎత్తున బెట్టింగులు కాస్తూ యమ జోరు మీద ఉన్నారు. కొంతమంది తమ నియోజకవర్గాల్లోని అభ్యర్థుల మెజార్టీ పైన, మరికొందరు రాష్ట్రంలో తెదేపా కూటమి అధికారంలోకి వస్తుందని, మరికొందరు వైకాపా మళ్లీ అధికారంలోకి వస్తుందని, ఇంకొందరు బూతుల వారిగా మెజార్టీ పైన జోరుగా బెట్టింగులు కాస్తున్నారు. ఇదంతా అనధికారికమైన మధ్యవర్తుల దగ్గర డబ్బులు పెడుతున్నారు. జూన్ 4 బట్టలెక్కింపు నాటికి బెట్టింగ్ల వ్యవహారం కోట్ల రూపాయలకు చేరిన ఆశ్చర్యపోనవసరం లేదు. పల్లెటూర్లు, పట్టణాలు అనే తేడా లేకుండా బెట్టింగుల జోరు కొనసాగుతోంది...

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

# లెక్కల హోరు బెట్టింగ్‌ల జోరు



సార్వత్రిక ఎనికల పోలింగ్ ముగిసినప్పటి నుంచీ అధికారంలోకి రాబోయే పార్టీపై రకరకాల చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా... అనూహ్యంగా ఒక అంశాన్ని ఒక వర్గం మీడియా జనాల్లోకి బలంగా తీసుకెళ్లింది. పోలింగ్ భారీగా నమోదైంది కాబట్టి అది పూర్తిగా ప్రభుత్వ వ్యతిరేక ఓటే.. అందువల్ల అధికారం కూటమిదే.. చరిత్రలో ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయంటూ బలంగా ప్రచారం తెరపైకి తెచ్చింది!దీంతో... ఒక వర్గం ప్రజానికం ఈ విషయాలను బలంగా నమ్మిందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో... జిల్లాలో బడా బెట్టింగ్ రాయుళ్లు బరిలోకి దిగారు. ఈ క్రమంలో గురువారం వరకూ టీడీపీ మీద 1:1.5 బెట్టింగ్ జరిగిన పరిస్థితి. పెరిగిన పోలింగ్ కారణాన్ని చూపెడుతూ కూటమి గెలుపును కన్ఫాం చేశారు. ఈ నేపథ్యంలో కొంతమంది కావాలనే ఈ తరహా ప్రచారం చేస్తున్నారనే చర్చా తెరపైకి వచ్చింది. గురువారం ఒక్క సారిగా పరిస్థితి మారిపోయిందని తెలుస్తుంది. ఐప్యాక్ టీం ని కలిసిన తర్వాత జగన్ పూర్తి ధీమాగా చెప్పడమో.. లేక, టీడీపీ అధినేత మహానాడుని వాయిదా వేయడమో.. కారణం ఏదైనప్పటికీ గత 24 గంటల నుంచి వైసీపీ అధికారంలోకి రాబోతుందంటూ బెట్టింగ్ పెట్టేవాళ్లు ఎక్కువైపోయారని అంటున్నారు. అవును... ఇప్పుడు గుంటూరు జిల్లాలో ఇదే హాట్ టాపిక్ గా మారింది. పల్నాడు, గుంటూరు , బాపట్ల జిల్లాలో బెట్టింగ్లు జోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. పోలింగ్ మిగతా 3వ పేజీలో



# రుతుపవనాల రాక కాస్త ఆలస్యమేనా..!!

ఈసారి రుతుపవనాలు ఆలస్యం కానున్నాయి. ఒక ప్రక్క రోహిణి కార్తె ఎండలు తీవ్ర రూపం దాల్చాయి. దీనివల్ల వాతావరణంలో ఎల్ నినో ప్రభావం ఏర్పడి రుతుపవనాల రాకకు ఏర్పడింది. దీనివల్ల వర్షాలు కూడా తొలి దశలో తక్కువగా ఉండి వ్యవసాయ పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో ఒక ప్రక్క ఉక్కపోత, మరో ప్రక్క ఎండల తీవ్రత జనాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఈ ఏడాది కొన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా 2 నుంచి 3 డిగ్రీ సెంటిగ్రేడ్ల. ఉష్ణోగ్రత అదనంగా నమోదు కావటం విశేషం. ఇలా వాతావరణంలో ఏర్పడిన విపత్కర పరిస్థితులు జనజీవనంతో పాటు వ్యవసాయ రంగాన్ని కూడా ఇబ్బందుల్లోకి నెట్టే పరిస్థితి ఏర్పడింది..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- జూన్ 4న కేరళ తీరాన్ని తాకనున్న రుతుపవనాలు
- కనిపిస్తున్న ఎల్ నినో ప్రభావం
- సేద్యం ఆలస్యం అయ్యే అవకాశం
- నిప్పుల కొలిమిలా ఆంధ్ర

దేశంలోకి నైరుతి రుతుపవనాల రాక ఈసారి స్వల్పంగా ఆలస్యం కానుంది. అవి జూన్ 4న కేరళ తీరాన్ని తాకుతాయని భారత వాతావరణ శాఖ మంగళవారం తెలిపింది. “సాధారణంగా రుతుపవనాలు జూన్ 1న కేరళకు చేరతాయి. అయితే... ఈ ఏడాది నాలుగు రోజులు ఆలస్యంగా వచ్చే అవకాశముంది. నిరుడు మే 29న రాగా 2021లో జూన్ 3న, 2020లో జూన్ 1న తీరాన్ని తాకాయి” అని వెల్లడించింది. కేరళకు రుతుపవనాల రాక దేశంపై వాటి మిగతా 3వ పేజీలో



# ఎవరి పుట్టి మునగనుందో..?

- వైకాపా పుట్టి అంటున్న ఉద్యోగులు
- కూటమి పుట్టి అంటున్న సామాన్యులు
- మహిళలు వృద్ధులు యువకులు, మద్దతు తమకంటే తమకు అంటున్న అధికార, ప్రతిపక్షాలు
- ఎవరి సర్వేలు వారివే
- సర్వేల కాలం చెల్లిందంటున్న ప్రజలు
- టెన్షన్ లో ఆయా పార్టీల అభ్యర్థులు

5 లో

2024 సాధారణ ఎన్నికల ఫలితాలపై సర్వత్ర ఉత్కంఠ రేకెత్తిస్తుంది. ఎన్నికల్లో వైకాపా పుట్టి మునిగిందని ఉద్యోగులు, ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు లేదు ప్రతిపక్ష కూటమి పుట్టి మునిగిందని సామాన్యులు అభిప్రాయపడుతున్నారు. ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి వరకు జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే ప్రతిపక్షానికి లాభం చేకూరుతుందని ఒక వర్గం చెబుతుండగా, అధికార పార్టీకి మద్దతు ఉంటుందనే అభిప్రాయం మరో వర్గం వ్యక్తం చేస్తుంది.

-పెదకూరపాడు మేజర్ న్యూస్

## పోటీ పరీక్షల ప్రత్యేకం

# సంతోషాలు మళ్ళీ వస్తాయి

**జీవితంలో జరిగే ఒక దురదృష్టం మరో గొప్ప అదృష్టానికి దారితీస్తుంది. జీవితంలో జరిగే ఒక అవమానం మరో గొప్ప రాజపూజ్యానికి దారితీస్తుంది. దీనిని గమనించుకుంటే మన జీవితానికి గొప్ప ఊరట లభిస్తుంది. రేపటి రోజు బాగుంటుందనే కదా ఈ రోజున మనం బ్రతికేది. ఈ ఆశావాదం గనక లేకపోతే జీవితాలపై ఆశలు వదులుకోవలసినదే. చావు అంచువరకూ వెళ్ళి తృటిలో తప్పించుకొని ఆనక కారణ జన్ములుగా మారిన వారూ ఉన్నారు. చాలా మంది పెద్దలు చెప్పేదేమంటే జీవితంలో ఒకటి, రెండు దెబ్బలు తగలాలి. అపుడే రాటుదేలతారు. అలా కాక కంఫర్ట్ జీవితానికి అలవాటుపడితే పరిస్థితులు ఏ కొంచెం మారినా తట్టుకోలేరు.**

నేటి యువతకు ప్రతీదీ ఓవర్‌నైట్‌లో జరగవలసి నదే. ఆగలేరు. లాగ్ అంటారు. ఒక చెట్టు మహా వృక్షంగా మారటానికి కొన్ని వత్సరాలు తీసుకుం టుంది. అలానే మన జీవితంలో కూడా రోజూ అద్భుతాలు జరగవు. కొన్నేళ్ళకి అద్భుతాలు జరుగు తాయి. అప్పటివరకు మనం వేచి ఉండాలి. వేచి ఉండాలి అంటే ముందు మనం బతికి ఉండాలి. బతికి ఉండాలంటే సమాజం గురించి పెద్దగా ఆలోచించ కూడదు. మారుతున్న సమాజాన్ని గమనించాలి. కానీ మనం, మన విలువలు మారకూడదు, మార్చుకోకూడదు. అందరూ మారుతున్నారు, మనమూ మారాలి అనే భావనలో మనుషులను పడదోసుకుంటూ వెళ్ళకూడదు.

**నలుగురితో నారాయణ అనొద్దు....**

కొందరి అభిప్రాయాలు తరచుగా మారి పోతుంటాయి. మరికొందరి అభిప్రాయాలు బలంగా, ధృడంగా ఉంటాయి. అభిప్రాయాలు మార్చుకొనేవారు అందలం ఎక్కినా ధృడంగా ఉన్నవారి భావాల వల్లనే అనేది మరువరాదు. నేను డిగ్రీ సెమిస్టర్ పరీక్షల జవాబులను మూల్యాంకనం చేస్తుంటాను. నా వద్దకు వచ్చేవి ఒక నలభై ఆన్సర్ షీట్లు అనుకుంటే, వానిలో దాదాపుగా 38మంది ఒక ఆన్సర్ మక్కీకి మక్కీ దించేస్తుంటారు. అందరూ ఒకే గైడ్ టెస్ట్‌పేపర్ చదవటమో, మరేదేనో నాకు తెలియదు కానీ ఓ ఇద్దరు జవాబులు వెరైటీగా, కాన్సెప్టబుల్ గా సబ్జెక్టివ్‌గా రాస్తారు. మరి నేను ఎవరికి ఎక్కువ మార్కులిస్తానో మీరు గెస్ చేయగలరు. జీవితంలో నలుగురితో నారాయణ అనొద్దు.రాజీపడి రాళ్ళుగా మారొద్దు. రత్నాల్లా మెరవాలి. పదిమంది మీ గురించి గొప్పగా చెప్పు కోవాలి. ఆ గొప్పలో మీరు సమాజానికి ఉపయో గపడాలి. **జీవించడం ఎందుకో తెలిసిన వ్యక్తి జీవనం ఎలా ఉన్నా భరించగలరు. ప్రతిదానికి ఒక సమయం ఉంటుంది.**



మీ జీవితంలో యవ్వనం కేవలం 15 సంవత్సరాలే. వన్స్ పెళ్ళి అయిందా?! ఇకపై మీరు చేసే ప్రతి పనికి మరొకరికి జవాబుదారీ అవ్వాల్సిందే! ఎట్టిపరిస్థితుల్లోనూ మీ జీవితం మీ చేతిలో ఉండదు. మీ రిమోట్ ఎవరుపడితే వారు కంట్రోల్ చేస్తారు. స్క్రీన్‌పై మీ బొమ్మను చూసి ఆనందపడతారు. అంటే పెళ్ళి చేసుకోవద్దని కాదు, కానీ ప్రతిదానికి ఒక సమయం ఉంటుందనేది చెప్పదలచాను. **ఒక దురదృష్టం మరో గొప్ప అదృష్టానికి దారి తీస్తుంది.**

నారా చంద్రబాబునాయుడు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి సి.ఎం.గా ఉన్నపుడు వచ్చిన అనేక డి.ఎస్సీ ప్రకటనల్లోని ఒక డిఎస్సీ ప్రకటనకు స్పందించి అష్టయి చేసి భీకరంగా చదివాడు ఒక బాబు. కానీ పాపం తోటివారు ఎంపికయ్యారు. కానీ తాను టీచర్‌గా ఎంపిక కాలేదు. ఆ బాబు భలే బాధపడ్డాడు. ఎంతగా అంటే హృదయం కందిపోయే లాగ. కానీ అదే సమ యంలో డి.వై. ఇ.ఓ.కు అనగా డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్‌కి నోటిఫికేషన్ పడి ఉన్నది. కసిమీద తాను మళ్ళీ చదివాడు. ఈసారి ఏకంగా డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ అయ్యాడు. తాను డి.ఎస్సీకి సెలక్ట్ అయి ఉంటే ఒక టీచర్‌గా మిగిలిపోయేవాడు. కానీ దానిని సాధించలేక పోయినందున డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ అయి ఆనక కొన్నాళ్ళకి డి.ఇ.ఓ. అయి జిల్లా టీచర్లందరి మీద అధిపతి అయ్యాడు. జిల్లా విద్యాశాఖకు తాను కార్యనిర్వాహకుడు అయ్యాడు. ఇన్‌స్పెక్షన్లపై స్కూళ్ళకు వెళితే తనతో డీఎస్సీకి ప్రిపేరయి సెలక్ట్ అయిన టీచర్లు గౌరవ సూచకంగా లేచి నిలబడ్డారు. చూడండి! అందుకే నేనంటున్నా 'ఒక దురదృష్టం మరో గొప్ప అదృష్టానికి దారి తీస్తుంది. కావలసినదల్లా ఒకే ఒక్క ఆశావాదం.

**మనసు పెట్టి పని చేయండి...**

మీరు ఒక పనిని మొదటిసారి చేస్తున్నపుడు తప్పనిసరిగా మీ మెదడు అందులో పెట్టి తీరాలి. అప్పుడు ఆ పని ఎలా చేయాలో తెలుస్తుంది. అనంతరం ఆ పని రెండోసారి చేయవలసివచ్చినపుడు అది సులువు అవుతుంది. ఎంతటి సులువు అంటే మీరు వేరొకరికి చెప్పేటంతగా.

**మైండ్ సెట్ మార్చుకోవాలి...**

మన ఉద్యోగార్థుల్లో చాలామంది గ్రూప్స్ పరీక్షలకి ఎంపిక కాలేకపోయాము అని బాధ పడుతుం టారు. కానీ భవిష్యత్తుని ఎవరు చూచారు అంచనాలు వేయడం తప్ప. ఏమో? రేపు మీకోసం ఇంతకన్నా పెద్దది దేవుడు రాసిపెట్టే ఉంటాడు. కొన్ని ఉదాహరణలున్నాయి కదా! మీ కష్టం మీరు చేయండి. మీరు చేసే ఈ కష్టం ఏ రంగంలోనయినా మిమ్మలను ఉన్నత శిఖరాలకి చేరు స్తుంది. ఆందోళన వల్ల ఒత్తిడి, ఈ రెండూ కలసి మంచి జీవనానికి శత్రువులు అని గ్రహించండి. ఎంతసేపటికీ నాకేంటి లాభం? అనుకోకుండా నేను కూడా అంటూ మైండ్ సెట్‌తో ఉండండి. ప్రకృతి కరుణించక మానదు. వర్షం కురవక ఆగదన్నట్లుగా మీ జీవితంలోనూ ఆనంద పుష్పాలు పూస్తాయి. పచ్చటి తివాచీ పరచుకుంటుంది. ఒక్కసారి మనం మన గత జీవితానికి తిరిగి చూస్తే అన్నీ దుఃఖాలే ఉండవు. అందులో సంతోషాలూ ఉంటాయి. అవే సంతోషాలు మళ్ళీ మన జీవితంలో రిపీట్ కాకుండా ఉంటాయా? చెప్పండి?



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## గ్రూప్-2 మెయిన్స్ ఎ.పి. ప్రి హిస్టరీ

**1. నవీన రాతియుగపు కుండలకు సంబంధించిన వ్యాఖ్యానాలలో ఈ క్రిందిది నిజమైనది?**
ఎ. చేతులతో తయారుచేసిన కుండలు
బి. కుమ్మరి చక్రంతో చేసిన కుండలు
సి. సగిషీలతో చేసిన మృణ్మయ కుండలు
డి. అసలు కుండలనే ఉపయోగించలేదు.

**2. చరిత్రపూర్వ యుగం నుండి చరిత్ర యుగం వరకు కొనసాగింపుగా ఆదిమానవుడు వాడిన చేతి పని ముట్లు, ఆనవాళ్ళు లభించిన ఏకైక ప్రదేశం ఏది? (ఆంధ్రాలో)**
ఎ. నాగార్జున కొండ బి. ఉట్నూరు
సి. పెదబంకూరు డి. పిక్లీ హల్

**3. నవీన రాతియుగపు ఉన్నతమైన సాంఘిక, సాంస్కృతిక జీవనానికి దర్పణం పట్టేది?**
ఎ. రాతి పెయింటింగ్‌లు
బి. అందంగా అలంకరింపబడిన కుండలు
సి. టెర్రకోట మట్టితో చేసిన అలంకరణ వస్తువులు
డి. పైవన్నీ

**4. మెగా లిత్ అనే పదానికి అర్థం?**
ఎ. సమాధులు బి. నిర్మాణాలు
సి. చనిపోయిన వారిని తగులబెట్టడం
డి. మరణించిన వారి వస్తువులపై కట్టిన కట్టడం

**5. 8 కాళ్ళతో చేసిన ఒక మట్టి జంతువు పొట్టలో చనిపోయిన వ్యక్తిని ఉంచి సమాధి చేయటాన్ని ఏమంటారు?**
ఎ. మెన్‌హిర్ బి. డొలమెన్
సి. సిస్ట్ డి. సోర్కఫోగస్

**6. ఆరుకాళ్ళతో మట్టితో చేయబడిన గొర్రె ఆకారం కలిగిన పొట్టలో చనిపోయిన మనిషిని పెట్టి సమాధి చేయబడిన ప్రదేశం ఏది?**
ఎ. నాగార్జున కొండ బి. జగ్గయ్యపేట
సి. శంఖవరం డి. ఉట్నూరు.

**7. మెగా లితిక్ పీరియడ్ కి చెందిన రాతి సమాధుల్లో బయల్పడిన కుండలకు సంబంధించి ఈ క్రింది వానిలో ఏది నిజం?**
ఎ. నల్లటి కుండలు మరియు గోధుమరంగు మట్టి పాత్రలు
బి. టెర్రకోట మట్టిపూసలు మరియు గవ్వలు చంద్రకాంతి శిలలు
సి. ఇనుముతో చేసిన వస్తువులు డి. పైవన్నీ

**8. మెగా లిథిక్ కల్చర్‌కి సంబంధించిన వ్యాఖ్యానాలలో ఈ క్రింది వానిలో ఒకటి నిజం కాదు?**
ఎ. రకరకాల ఆకృతులలో కుండలు ఉన్నాయి
బి. గోడలు బంకమన్నుతో చేయబడి ఉన్నాయి.
సి. ఇనుముతో కూడిన పరిజ్ఞానం ఉంది.
డి. చనిపోయిన వారి సమాధులలో పెంపుడు జంతువుల అస్థిపంజరాలు ఉన్నాయి.

**9. మెగా లిథిక్ కాలంనాటి లేదా బృహత్ శిలా యుగం కాలంనాటి వ్యవసాయ పద్ధతులలో సూచన చేసే అంశం ఈ క్రింది వానిలో ఏది?**
ఎ. ఇనుప నాగళ్ళు , ఇనుప కొడవళ్ళను వాడడం
బి. పెంపుడు జంతువులను మచ్చిక చేసుకోవటం
సి. నదీ తీరాల వద్ద తమ నివాసాలను ఏర్పాటు చేసుకోవడం
డి. పైవన్నీ

**10. మెగా లితిక్ కల్చర్ లేదా బృహత్ శిలాయుగం కాలంనాటి నివాసాల నిర్మాణాలలో సరి కానిది గుర్తించండి?**
ఎ. ఒకే ప్రణాళికతో కూడిన అండాకారపు, వృత్తాకారపు, దీర్ఘచతురస్రాకారంలో నిర్మించిన ఇండ్లు.
బి. బంకమట్టితో నిర్మాణం చేసిన గోడలు కలిగిన ఇండ్లు
సి. బంకమన్నుతో అలికిన అంతస్తుల ఇండ్లు
డి. కలప స్తంభాల మద్ధతుతో గడ్డితో నేసిన పూరి కప్పులు తో కూడిన ఇండ్లు.

**11. ఆంధ్రాలో నివసించిన పాత రాతియుగపు మానవుడు ఏ జాతికి చెందిన వాడు?**
ఎ. హెూమోసేపియన్
బి. హెూమో ఎరాక్టస్
సి. హెూమోసేపియన్ సేపియన్
డి. నియార్తాండల్

**12. కృష్ణాజిల్లా ఉస్తపల్లి ఏ పాత రాతియుగపు పనిముట్లకు కేంద్రం?**
ఎ. రాతి ఈటెలు బి. చేతి గొడ్డళ్ళు
సి. రాతి పెచ్చులు డి. చెకుముకి రాళ్ళు

**13. యాగంటి సమీపాన జ్వాలాపురం ఏ పనిముట్లకి ఆయుధాలకి ప్రసిద్ధి?**
ఎ. ఎముకల పరిశ్రమ బి. చేతి గొడ్డల్ల పరిశ్రమ
సి. గోకుడు రాళ్ళ పరిశ్రమ
డి. రాతి పెచ్చుల పరిశ్రమ

**14. ఈ క్రింది వానిలో అషులియన్ పరిశ్రమకు చెందిన రాతి వస్తువులు ఏవి?**
ఎ. చేతి గొడ్డళ్ళు బి. విల్లు, బాణం
సి. రాతి మొనలు డి. ఒడిసె రాళ్ళు

**15. చరిత్రపూర్వయుగంలో ఆంధ్రాలో సంచరించిన మహా గౌళి ఏ కాలానికి చెందినది?**
ఎ. మెసోలితిక్ బి. మిసోజాయిక్
సి. చాల్కో లితిక్ డి. అప్పర్ పాలియో లిథిక్

**16. స్థూపాలకు ముందు ఆంధ్ర ఆదిమానవులు నిర్మించిన వాస్తు నిర్మాణాలు ?**
ఎ. విహారాలు బి. ఆరామాలు
సి. కైరన్లు డి. రాతి గుహలు

**17. నిప్పుని మండించిన బూడిద రాశులు బయల్పడిన ఆంధ్ర ప్రాంతం ఏది?**
ఎ. శంఖవరం బి. పాలువాయి
సి. హాలికల్ డి. కొత్తకల్లు

**18. ఈ క్రింది వానిలో పాత రాతియుగపు పనిముట్టు కానిది గుర్తించండి?**
ఎ. రాతిపెచ్చు బి. రాతి కొడవలి
సి. ఈటెమొన డి. స్పటిక శిల

**19. శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు ఆర్కియాలజీ మ్యూజియం నెలకొన్న ప్రదేశం ఏది?**
ఎ. సింగరాయకొండ బి. కనపర్తి
సి. హనుమంతుని పాడు డి. త్రిపురాంతకం

**జవాబులు :**
1)ఎ, 2)ఎ, 3)డి, 4)ఎ, 5)డి, 6)సి, 7)ఎ, 8)డి, 9)డి, 10)సి, 11)ఎ, 12)బి, 13)ఎ, 14)ఎ, 15)బి, 16)సి, 17)డి, 18)బి, 19)బి

# లెక్కల హోరు - బెట్టింగుల జోరు

(మొదటి పేజీ తరువాయి)

ముగిసినప్పటినుంచీ కూటమి గెలుస్తుందంటూ బెట్టింగ్ ఎక్కువగా సాగగా.. గత 24 గంటల నుంచి వేవ్ మొత్తం మారిందని అంటున్నారు. "గతంలో లగడపాటి మాటలు నమ్మి మునిగిపోయాము.. ఈసారి ఓటింగ్ పెద్ద ఎత్తున జరిగింది కాబట్టి అది ప్రభుత్వ వ్యతిరేక ఓటు అనే మాటలూ నమ్మి మరోసారి మోసపోలేము" అనే కనువిప్పు బెట్టింగ్ రాయుళ్లలో కలిగిందని చెబుతున్నారు.

పైగా పెరిగిన ఓటింగ్ శాతం ప్రభుత్వ వ్యతిరేక ఓటు అని చెప్పలేమని.. పథకాలు పోకూడదంటే జగన్ నే గెలిపించుకోవాలనే ఉద్దేశ్యంతో అది ప్రభుత్వ అనుకూల ఓటు కూడా అయ్యి ఉండొచ్చని భావించారని చెబుతున్నారు. ప్రధానంగా పెన్షన్ తీసుకుంటున్న వృద్ధులు, సంక్షేమ పథకాలు తీసుకున్న మహిళలు పెద్ద ఎత్తున పోలింగ్ కు హాజరవ్వడం అనేది ప్రో గవర్నమెంట్ ఓటింగ్ అని విశ్లేషణలు తెరపైకి వస్తున్నాయి. ఇదే సమయంలో... లోకల్ సర్వేలు అన్నీ వైసీపీ అనుకూలంగా చూపిస్తున్నాయని.. ఇదే సమయంలో కొన్ని జాతీయ సర్వేలు కొన్ని మాత్రమే కూటమికి అనుకూల ఫలితాలు ఇస్తున్నాయని అంటున్నారు. మరో ప్రక్క కులాల వారీగా ఓట్ల ను లెక్క పోలింగ్ కేంద్రాల్లో బూతుల్లో ఏజెంట్లుగా ఉన్న వ్యక్తుల వద్ద నుంచి మార్కింగ్ చేసిన జాబితాలు తీసుకొని కులాల వారీగా కూడా ఓట్లను నిశితంగా పరిశీలిస్తూ లెక్కలు వేస్తున్నారు.ఇదే సమయంలో ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, క్రిస్టియన్స్ లో సుమారు 90% వైసీపీకి వేశారని.. బీసీలు కూడా 50 శాతం, కాపు మహిళలు 50 - 60 శాతం జగన్ కి జైకొట్టిన పరిస్థితి అనే విశ్లేషణలు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు బాగా పనిచేశాయని, ఈ పథకాలు అందుకున్న లబ్ధిదారులు పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొన్నారనీ వైకాపా నేతల ప్రచారం చేస్తున్నారు. అంతేకాదు ఇరు పార్టీ నాయకులు పోలింగ్ రోజు బూతుల వద్దకు ఓటర్లను చేర్చడంలో సఫలీకృతులయ్యారు.కూటమి గెలిస్తే ఇప్పుడు కరెక్ట్ గా అందుతున్న పథకాలు ఆగిపోతాయని.. పైగా అంతగా జగన్ పై వ్యతిరేకత రావడానికి గల కారణాలు కూడా లేవని.. కోవిడ్ లాంటి కారణం దొరికినా ప్రజలకు పథకాలు ఆగకుండా అందించారని ప్రజల్లో విశ్వాసం బలంగా ఉందని చెబుతున్నారు. ఇదే సమయంలో.. జగన్ కంటే ఎక్కువ పథకాలే ఇస్తామని చంద్రబాబు చెప్పినా.. అధికారంలోకి వచ్చిన తర్వాత టెరమ్స్ & కండిషన్స్ చాలా ఉంటాయని, నమ్మే పరిస్థితి లేదని భావించారని చెబుతున్నారు పైగా వైఎస్ జగన్ పై ఒక వర్గం మీడియాలోనూ, టీడీపీ నేతలు చెబుతున్న మాటల్లో మాత్రమే వ్యతిరేకత కనిపిస్తుందని.. గ్రౌండ్ లెవెల్ లో మాత్రం వీరు చెబుతున్నంతగా, ప్రచారం చేస్తున్నంతగా అయితే వ్యతిరేకత లేదని అంటున్నారు. దీంతో... మరోసారి ఏపీలో ఫ్యాన్ గుక్కపట్టి తిరగడం కన్ఫాం అనే చర్చ ఒక్కసారిగా మొదలవ్వడంతో.. బెట్టింగ్ రాయుళ్ల ఆలోచనా సరళి కూడా మారిందని.. ఫలితంగా వైసీపీ గెలుస్తుందంటూ బెట్టింగ్ చేసేవారి సంఖ్య బాగా పెరుగుతుందని చెబుతున్నారు.



## సీసాల్లో పెట్రోలు, డీజిల్ నింపొద్దు

### ఎన్నికల కమిషన్ ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలోని పెట్రోలు బంకుల నిర్వాహకులకు ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. సాధారణ ఎన్నికల నియామవళి ప్రకారం కంటెయినర్లు, సీసాల్లో పెట్రోలు, డీజిల్ నింపవద్దని సూచించింది. ఓట్ల లెక్కింపు తదుపరి చర్యలు పూర్తయ్యే వరకు వాహనాలకు మాత్రమే ఇంధనం నింపాలని ఆదేశించింది. పౌరసరఫరాలశాఖ ద్వారా రాష్ట్రంలోని పెట్రోల్, డీజిల్ బంకు యజమానులకు నోటీసులు అందాయి. అందులోని నిబంధనలు ఉల్లంఘిస్తే బంకు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించింది. ఈసీ, పౌరసరఫరాలశాఖ ఆదేశాలను యజమానులందరూ తప్పనిసరిగా పాటించాలని డీలర్ల సమాఖ్య అధ్యక్షులు రావి గోపాలకృష్ణ కోరారు.

## గ్రంథాలయం విద్యార్థులకు ఎంతో దోహదం



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయం ఎంతో మేలు చేకూరుతుంది అని జిల్లా గ్రంధాలయ కార్యదర్శి వి .సుబ్బరత్తమ్మ పేర్కొన్నారు శనివారం రాజధాని అమరావతి లో,గ్రంధాలయాన్ని ఆకస్మిక తనిఖీలు చేపట్టారు వేసవి శిక్షణ శిబిరం సందర్భంగా,నిర్వహణ గురించి గ్రంథాలయాదికారి టి గిరిధర్ కుమార్ ని, విద్యార్థులును అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి వేసవి శిక్షణ శిబిరానికి ఏక్కువ.మంది విద్యార్థులు వినియోగించుకునే విధంగాచర్యలుచేపట్టవలసినదిగా ఆదేశించారు.

# రుతుపవనాల రాక కాస్త ఆలస్యమేనా..!

(మొదటి పేజీ తరువాయి)


పురోగతిని వెల్లడిస్తాయి. అలాగే వేడి, పొడి సీజన్ నుంచి వాతావరణం వర్షకాలానికి పరివర్తన చెందే ముఖ్యమైన సూచికగానూ పరిగణిస్తారు. సముద్రంపై ఎల్‌నినో ప్రభావం కనిపిస్తున్నా... ఈ సీజన్‌లో దేశంలో సాధారణ వర్షపాతమే నమోదవుతుందని వాతావరణ శాఖ ఏప్రిల్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే. మన దేశంలో 52% నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా తో40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి.

**జూన్ 4న కేరళను తాకనున్న రుతుపవనాలు**

నైరుతి రుతుపవనాల రాక కాస్త ఆలస్యం కానుంది. జూన్ 4వ తేదీ నాటికి అవి కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. నైరుతి రుతుపవనాలు సాధారణంగా జూన్ 1 నాటికి కేరళలో ప్రవేశిస్తాయి. అయితే, ఈ ఏడాది నాలుగు రోజులు ఆలస్యంగా జూన్ 4న ప్రవేశించే అవకాశం . గతేడాది మే 29 నాటికే అవి కేరళ తీరానికి చేరుకున్నాయి. 2021లో జూన్ 3న, 2020లో జూన్ 1న ప్రవేశించాయి.

**ఎల్ నినో పరిస్థితులు ఏర్పడినప్పటికీ..**

భారత్‌లో ఈసారి సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం గత నెలలో వెల్లడించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. భారత్‌లో వర్షపాతం ప్రధానంగా రుతుపవనాల వల్ల సంభవిస్తుంది. దేశ వ్యవసాయ రంగానికి ఇవి ప్రధాన ఆధారం. సాగు విస్తీర్ణంలో 52 శాతం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇది దేశ మొత్తం ఆహారోత్పత్తిలో 40 శాతం వాటా. తద్వారా దేశ ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వానికి కీలకమైన సహకారం లభిస్తుంది. ఈ ఏడాది ఇప్పటివరకు ఆంధ్ర ,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు అధికంగానమోదవుతున్నాయి. భానుడి సెగలకు జనం అల్లాడిపోతున్నారు. సాధారణం కన్నా 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగానమోదవుతున్నాయని వాతావరణ . తెలియజేసింది. ఉత్తర, ఈశాన్య, తూర్పు తెలంగాణ జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు అధికంగానమోదవుతుంటే మిగతాజిల్లాల్లోసాధారణం కన్నా



ఒకటి నుంచి రెండు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నట్లు హైదారాబాద్ వాతావరణ శాఖ తెలియజేస్తుంది. ఈనెల 19 నుంచి వేడి వాతావరణంతో పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగి జనం అల్లాడిపోయారు.

**నిప్పుల కొలిమిలా మారిన ఆంధ్రప్రదేశ్**

వాయువ్య భారత్ నుంచి వీస్తున్న ఉష్ణగాలుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ నిప్పుల కొలిమిని తలపిస్తోంది. భానుడి ప్రతాపానికి తోడు వడగాల్పులు రాష్ట్రంలోని ఉష్ణోగ్రతల తీవ్రతను గరిష్ఠానికి చేర్చాయి. కోస్తాంధ్ర, రాయలసీమల్లోని అన్ని ప్రాంతాల్లోనూ పగిటిపూట గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరువగా నమోదవుతున్నాయి. ప్రత్యేకించి కోస్తాంధ్రలోని ఉభయగోదావరి నుంచి నెల్లూరు వరకు ఉష్ణగాలుల ప్రభావం తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. అత్యధికంగా రాజమహేంద్రవరంగ్రామీణ ప్రాంతంలోని ధవళేశ్వరం వద్ద 46.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేటలో 46.49 డిగ్రీలు, గుంటూరు జిల్లా పొన్నూరులో 46.2, తూర్పుగోదావరి 46.06, శ్రీకాకుళం, బాపట్ల, కోనసీమ, గుంటూరు, కాకినాడ, కృష్ణా, ఏలూరులో 46 డిగ్రీల చొప్పున, నెల్లూరు, పల్నాడు, తిరుపతి, మన్యం, నంద్యాల, విజయనగరం, పశ్చిమగోదావరి, అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లో 45 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ దాదాపుగా 40-44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలంతా వేడిమికి ఉక్కిరిబిక్కిరిఅవుతున్నారు. రాగల రెండు మూడు రోజుల పాటు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొనే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది.


**PUBLIC NOTICE**

We, Andhra Cement Limited a company incorporated and registered under the Companies Act 1956, and is validly existing and operating under the Companies Act, 2013 with its registered office at Sri Durga Cement Works, Sri Durgapuram, Guntur, in the state of Andhra Pradesh – 522414 ("**Company**") do hereby give notice to the public at large and to all concerned that the Company has lost/misplaced its original title/lease documents during the transit and transportation of its office premises from Dachepally to Hyderabad (the details of documents lost/misplaced is given hereunder) (hereinafter referred to as the "**said Properties**") and in this regard the necessary police complaint dated 04.05.2024 has been filed by the Company before the Dachepally Police Station.

All the persons including natural and legal person are hereby informed by this public notice that if they are in custody or knowing the whereabouts of such lost title deeds and documents with respect to the said Property are requested to make the same known as well as handover original title deeds within a period of 14 days from the date of this Public Notice to the office of the Company mentioned herein above. Further, the Company is the absolute owner of the said Property which is free and clear of all claims, charges and encumbrances irrespective of the loss of original title/lease deeds as the rights and title of the said Property remain vested with the Company forever unless the Company itself creates a third-party interest.

The details of the title documents of the properties owned by Andhra Cements Limited are mentioned below:

| Name of the Village | Title Document No. |
|---|---|
| **Pondugula Village (SRO Gurazala)** | 3145/1984, 3146/1984, 3147/1984, 3148/1984, 3149/1984, 3150/1984, 3155/1984, 3179/1984, 3180/1984, 3181/1984, 3182/1984, 3183/ 1984, 3204/1984, 3205/1984, 3219/1984, 3220/1984, 3321/1984, 3327/1984, 3333/1984, 3337/19843341/1984. |
| **Gamalapadu Village (SRO Gurazala)** | 350/1979, 432/1979, 434/1979, 439/1979, 1184/1979, 1864/1982, 1865/1982, 1866/1982, 1870/1982, 2116/1981, 2504/1981, 2507/1981, 204/1979, 228/1979, 300/1979, 346/1979, 365/1979, 396/1979, 439/1981, 1023/1986, 1024/1986, 1029/1986, 1031/1986, 1072/1986, 1270/1986, 3178/1984, 3218/1984, 3332/1984, 945/1986, 946/1986, 947/1986/, 948/1986, 986/1986,987/1986,988/1986, 1475/1979, 1648/1979, 1649/1979, 1819/1979, 2262/1979, 2299/1979, 388/1981, 376/1979, 383/1979, 385/1979, 398/1979, 399/1979, 424/1979, 425/1979, 458/1979, 460/1979, 485/1979, 486/1979, 487/1979, 491/1979, 492/1979, 503/1979, 504/1979, 505/1979, 537/1979, 538/1979, 570/1979, 649/1979, 662/1979, 667/1979, 668/1979, 701/1979, 721/1979, 723/1979, 777/1979, 778/1979, 882/1979, 1142/1979, 262/1979, 321/1979, 240/1979, 244/1979, 249/1979, 253/1979, 264/1979, 266/1979, 268/1979, 270/1979, 279/1979, 280/1979, 285/1979, 286/1979, 288/1979, 293/1979, 299/1979, 18/1979, 148/1979,154/1979, 155/1979, 156/1979, 158/1979, 159/1979, 161/1979, 162/1979, 165/1979, 190/1979, 191/1979, 207/1979, 209/1979, 217/1979, 218/1979, 220/1979, 221/1979, 224/2979, 237/1979, 238/1979, 239/1979, 241/1979, 320/1979, 322/1979, 323/1979, 324/1979, 327/1979, 332/1979, 333/1979, 334/1979, 358/1979, 362/1979, 363/1979, 367/1979, 371/1979, 372/1979, 373/1979, 374/1979, 375/1979 |
| **Mining Land (Lease Deeds) Gamalapadu** | 2684/2000, 1856/2001, 358/2004 |
| **Mining Land (Lease Deeds) Ramapuram** | 1855/2001, 1857/2001, 1047/2003, Supplementary Mining Lease Deed dated July 16, 2014. |
| **Government Orders for mining lease – Gamalapadu** | Government of Andhra Pradesh Order, Ind & Com (M. II) Dept. G.O.Ms.No.1013/1977, G.O.Ms.No.296/2000, G.O.Ms. No. 417/2001, G.O.Ms.No.318/2003, G.O.M.s. No. 177/2017. |
| **Government Orders for mining lease – Ramapuram** | Government of Andhra Pradesh Order, Ind & Com (M. II) Dept. G.O.Ms.No.418/2001, G.O.Ms.No.424/2001, G.O.Ms.No.178/2003, G.O.Ms. No. 78/2014 and Letter No. 15370/R3-3/2016 of Department of Mines and Geology, Government of Andhra Pradesh. |

**CH.Ramakrishna**
**Andhra Cements Limited**
**Contact No: 9182881991**

## పల్నాడు కలెక్టర్, మూడు జిల్లాలకు ఎస్పీలను నియమించిన ఈసీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



పల్నాడు జిల్లా కలెక్టర్‌గా లట్కర్ శ్రీకేశ్ బాలాజీతో పాటు మూడు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. పల్నాడు ఎస్పీగా మల్లికా గార్గ్, తిరుపతి ఎస్పీగా హర్షవర్ధన్, అనంతపురం ఎస్పీగా గౌతమి సాలిని నియమించింది. ఏపీలో పోలింగ్ రోజు, ఆ తర్వాత చెలరేగిన హింసపై కేంద్ర ఎన్నికల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీతో భేటీ తర్వాత అసహనం వ్యక్తం చేస్తూ మూడు జిల్లాలకు చెందిన కీలక ఉన్నతాధికారులపై కొరడా ఝుళిపించింది. పల్నాడు, అనంతపురం జిల్లా ఎస్పీలపై సస్పెన్షన్ వేటు వేసిన ఈసీ.. ఇద్దరినీ వెంటనే విధుల్లోంచి తప్పించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్, డీజీపీలను ఆదేశించింది. అలాగే, పల్నాడు జిల్లా కలెక్టర్, తిరుపతి ఎస్పీలను బదిలీ చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలకు ఆదేశించిన విషయం తెలిసిందే.

## పల్నాడు జిల్లా కలెక్టర్‌గా శ్రీకేశ్ లాట్కర్

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాట్కర్ నియమితులయ్యారు. ఈయన 2011 ఐఏఎస్ బ్యాచ్ కి చెందిన వ్యక్తి. గతంలో ఆంధ్రప్రదేశ్ ఆగ్రోస్ సంస్థకు, అగ్రికల్చర్ కోఆపరేషన్ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులుగా, మేనేజింగ్ డైరెక్టర్ గా వ్యవహరించారు. అలాగే శ్రీకాకుళం జిల్లాలో కలెక్టర్ గా కూడా పని చేశారు. ప్రస్తుతం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ పనిచేస్తుండగా.. బదిలీపై పల్నాడుకు కలెక్టర్ గా రానున్నారు.

## సంక్షేమం అభివృద్ధి వైసీపీకి పట్టం కడతాయి

### వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రటరీ సందీప్..



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** గత ఐదేళ్లు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమం అభివృద్ధి కి రాష్ట్ర ప్రజలు పట్టబోతున్నారని రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ సెక్రెటరీ శృంగారపాటి సందీప్ తెలిపారు. శనివారం తుళ్లూరులోని వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ గ్రామ సచివాలయ వ్యవస్థ తో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమైందన్నారు జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు ఓట్ల రూపంలో వైసీపీని గెలిపించబోతున్నాయని తెలిపారు. రాజధాని అమరావతిలో పోలీస్ యంత్రాంగం లేకుండా కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో తెలుగుదేశం పార్టీ విధ్వంసం సృష్టించే పనిలో నిమగ్నమయ్యారని విమర్శించారు. తాడికొండ పై మరోసారి వైసీపీ జెండా ఎగరవేస్తున్నామని అన్నారు. ఎన్నికలు కౌంటింగ్ లో అరాచకాలు సృష్టించేందుకు తెలుగుదేశం పార్టీ పథకం ప్రకారం పన్నాగం పన్నుతున్నాయని ఆరోపించారు. వైసిపి నాయకత్వం తాటాకు చప్పుళ్ళకు దడవదని ఎటువంటి పరిస్థితుల్లోనైనా తెలుగుదేశం పార్టీ అరాచకాలను అడ్డుకునేందుకు కార్యకర్తలు నాయకత్వం సిద్ధంగా ఉందని అన్నారు.

## అలరించిన నృసింహ గాన వైభవం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శనివారం బెల్లంకొండ ఛారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జరిగిన నృసింహ గానవైభవం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాయనీమణులు చింతలపాటి రమామహేశ్వరి, యిమ్మడి అంజనీదేవి, పావని, నాగలక్ష్మి బృందం తమ గాత్రధారణలో పలు నృసింహ పలు నృసింహ కీర్తనలను శ్రావ్యంగా ఆలపించారు. వయోలిన్‌పై పాలపర్తి ఆంజనేయులు, తబలాపై బాలాజి వాయిద్య సహకారం అందించారు.

# పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపుపై అప్రమత్తంగా ఉండాలి

**గుంటూరు అదనపు కమిషనర్ ఆదేశం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



కౌంటింగ్ విధులు కేటాయించ బడిన అధికారులు, సిబ్బంది పోస్టల్ ఓట్ల లెక్కింపు పై అప్రమత్తంగా ఉండాలని నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె. రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని గుంటూరు వెస్ట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జూన్ 4 న జరిగనున్న ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై మరియు విధులు కేటాయించబడిన ఉద్యోగులు నిర్వహించవలసిన విధుల పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ %ఆ% ఆర్ఓ మాట్లాడుతూ, జూన్ 4న ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతుందని, పోటీ చేసిన రాజకీయ పార్టీల, స్వతంత్ర అభ్యర్థులకు లెక్కింపు తేదీ, సమయం గుర్చి నోటీసు ద్వారా సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలోని ఇతర నియోజకవర్గాలతో పాటు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు జరిగే యూనివర్సిటీలో ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పక్కాగా ఏర్పాట్లు చేయాల న్నారు. కౌంటింగ్ విధులు కేటాయించిన అధికారులకు, సిబ్బందికి గుర్తింపు కార్డులను అంద జేయాలని, సెక్టార్, పోలింగ్ కేంద్రాల వారీగా టేబుల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ నుండి ఈవిఎంలు తీసుకొచ్చేందుకు, అధికారులు, లెక్కింపు సిబ్బంది, అభ్యర్థులు, ఏజంట్లు లెక్కింపు కేంద్రంలోనికి వచ్చేందుకు వేరువేరుగా మార్గాలు ఉండాలని, అవసరమైతే బారికేడింగ్ చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సిసి కెమెరాలను ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, సదరు విజువల్స్ ని యూనివర్సిటీ ప్రాంగణంలోని కంట్రోల్ రూమ్ లో చూడవచ్చని అభ్యర్థులకు తెలియచేయాలన్నారు. కౌంటింగ్ కు అవసరమైన మెటీరియల్ చెక్ లిస్ట్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. టేబుళ్ళ వారీగ, రౌండ్ల వారీగా ఫలితాలను జిల్లా ఎన్నికల అధికారి, ఎన్నికల కమిషన్ కు ఎప్పటికప్పుడు అందిం చేందుకు అవసరమైన కంప్యూటర్ ఆపరేటర్లు, కంప్యూటర్లు, డిజిటల్ స్క్రీన్ ముందస్తుగా సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఈ ఈ లు కొండారెడ్డి, కోటేశ్వర రావు, సూపరింటెంట్లు వెంకట రామయ్య, సాంబశివరావు, పద్మ,ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞాతంలో మొక్కజొన్న కొనుగోలు వ్యాపారి

- రూ.86 లక్షలకుచ్చుటోపి
- ఆందోళనలో రైతులు



**తాడికొండ, మేజర్ న్యూస్ :** మంగళగిరి మండలం నిడమర్రు గ్రామానికి చెందిన మర్రెడ్డి సాంబి రెడ్డి, తాడికొండకు చెందిన గోగినేని హరిబాబు, పొన్నెకల్లుకు చెందిన నెల్లూరు సుబ్బారావు అనే రైతులు పండించిన మొక్కజొన్న పంటను గుంటూరు నగరం సంగడిగుంటకు చెందిన సముద్రాల గురునాథం కొనుగోలు చేసాడు. వ్యాపారి కొంత నగదు చెల్లించి, మరికొంత నగదు చెల్లించకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. ప్రశ్నిస్తే చల్లని చెక్కులు ఇస్తూ రైతులను మోసం చేస్తున్నాడు. రూపాయలు 86 లక్షలు కుచ్చు టోపీ పెట్టాడు. ఈ మేరకు బాదిత రైతులు శనివారం తాడికొండలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. స్పందించిన రైతు సంఘం బాదిత రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.వి.వి. ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ జమలయ్య, రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ, జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, సిపిఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివ శంకర్రావు, రైతు సంఘ నాయకులు చింతల భాస్కరరావు, కనకాల పూర్ణచంద్రరావు, బాధిత రైతులు పాల్గొన్నారు.

# అనాధలకు వరం "విజయ హెల్త్‌కేర్ ట్రస్ట్"

**ఫౌండర్ కాగితాల స్వాతి గౌడ్**





**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** మంగళగిరి పట్టణ పరిధి లోని కుప్పరావు కాలనీ 9 వ లైన్ లో దిక్కు తోచని స్థితిలో అనాధగా నడిరోడ్డు మీద నివాసం ఉంటున్న దామర్ల కృష్ణయ్య గురించి స్థానికుల, విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ కి సమాచారం అందజేయగా శనివారం విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఫౌండర్ స్వాతి గౌడ్ కృష్ణయ్యకు అనారోగ్యం కారణంగా కనీసం కదలేని పరిస్థితిలో ఉండటం చూసి ఆయనకు తగిన వైద్యం అందించి పూర్తిగా నయమయ్యే వరకు నవులూరు గ్రామంలోని శివశక్తి ఆశ్రమంలో ఆయనకు నివాసం ఏర్పాటు చేయడం చేశారు. ఈ సందర్భంగా విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఫౌండర్ కాగితాల స్వాతి గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలకు విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఎప్పుడు అండదండగా ఉంటుందని నిరాశ్రయులైన వృద్ధులను చిన్న పిల్లలను ఆశ్రమంలో తమ వంతు బాధ్యతగా చేర్పిస్తామని అంతేకాకుండా అనారోగ్యం, వృధ్యాప్యం వల్ల నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్న వారు ఎవరైనా సహాయం కొరకు తమని సంప్రదించవచ్చునని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మెంబర్ బొడ్డేటి రమేష్, కాటూరి శ్యామ్ శివ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగరాజ స్వామి జయంతి ఉత్సవం




**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ కళావేదికపై గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో శనివారం సంగీత సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి 257వ జయంతి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. తొలుత టి. ఆదిత్యవాణి, టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు జ్యోతిప్రజ్వలన చేసి త్యాగరాజస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఉదయం స్థానిక కళాకారులు త్యాగరాజ స్వామి విరచిత పంచరత్న కీర్తనలను గోష్ఠి గానం నిర్వహిచారు. సాయంత్రం ప్రముఖ సంగీత విద్వాంసులు ధూళిపాళ్ళ సాయిదీక్షిత్ తమ గాత్ర ధారణలో త్యాగరాజ స్వామి విరచిత పలు కీర్తనలను శ్రావంగా ఆలపించారు. వయోలిన్‌పై గాయత్రీ విభావరి, మృదంగంపై కుందుర్తి అరవింద్ వాయిద్య సహకారం అందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ పి. విజయ, ప్రధాన కార్యదర్శి యం.వై. శేషరాణి, ఉపాధ్యక్షులు డాక్టర్ రాజరాజేశ్వరి, యం. మీనాక్షి, పి. లలితాదేవి, కార్యదర్శులు మంగాదేవి, యం. మాధవీకృష్ణ, కోశాధికారి యం. విజయలక్ష్మీ లు పాల్గొని కళాకారులను ఘనంగా సత్కరించారు.

# ఎవరి పుట్టి మునగనుందో...?

- వైకాపా పుట్టి అంటున్న ఉద్యోగులు
- కూటమి పుట్టి అంటున్న సామాన్యులు
- మహిళలు వృద్ధులు యువకులు, మద్దతు తమకంటే తమకు అంటున్న అధికార, ప్రతిపక్షాలు
- ఎవరి సర్వేలు వారివే
- సర్వేల కాలం చెల్లిందంటున్న ప్రజలు
- టెన్షన్ లో ఆయా పార్టీల అభ్యర్థులు

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

మహిళలు వృద్ధులు ఓట్ల అధికార పార్టీకి గంప గుర్తుగా పడ్డాయని అధికార పార్టీ నాయకులు చెబుతున్నారు వీరితో రాజకీయ విశ్లేషకులు సైతం ఏకీభవిస్తున్నారు. సాధారణంగా ఓటింగ్ శాతం అధికంగా జరిగితే అధికార పార్టీకి వ్యతిరేకంగా తీర్పు వస్తుందని నానుడి గతంలో ఉంది. ప్రస్తుత ఎన్నికల్లో కూడా ఓటింగ్ శాతం అధికంగా ఉన్న కారణంగా అధికార పార్టీకి వ్యతిరేకంగా తీర్పు ఉంటుందని ప్రతిపక్షాలు చెబుతున్నాయి ఇదంతా గతమని ప్రస్తుత అధికార పార్టీకి మద్దతు ఉన్నా కారణంగానే పోలింగ్ శాతం భారీగా పెరిగిందని అధికార పార్టీ అభిప్రాయపడుతుంది. ఇందుకు పశ్చిమబెంగాల్ తమిళనాడు అదే విధంగా 2009 ఏపీలో ఇంకా తెలంగాణలో 2018లో జరిగిన ఎన్నికల నిదర్శనమని అధికార పార్టీకి చెందిన వారు చెప్తున్నారు అయితే ప్రస్తుత 2024 ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన నాయకులు ముఖ్యంగా సీఎం జగన్ ఉద్యోగ ఉపాధ్యాయ అదేవిధంగా ఆరోగ్యశాఖ ఉద్యోగుల విషయంలో అవలంబించిన విధానాల వల్ల ఉద్యోగ వర్గాలు వ్యతిరేకతతో ఉన్నారని వాస్తవానికి ఆయా ఉద్యోగుల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన విధానం ఏ మాత్రం సమంజసం లేదని ఈ కారణంగానే ఉద్యోగ ఉపాధ్యాయులు చాలావరకు ప్రభుత్వంకి వ్యతిరేకంగా పనిచేశారని వీరికి తోడుగా పోలీస్ శాఖ సైతం ప్రభుత్వ వ్యతిరేకంగా పనిచేస్తుందని కొంతమంది చెబుతున్నారు. వాస్తవానికి ఉపాధ్యాయులను ఎన్నికల నుంచి తప్పించి ఎన్నికల నిర్వహించుకోవాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి శతవిధాల ప్రయత్నం చేశారు ఇందుకు ప్రభుత్వ జీవో సైతం తెచ్చింది కానీ భారత రాజ్యాంగం కల్పించిన సదుపాయాన్ని అదేవిధంగా రాజ్యాంగ హక్కుని వినియోగం చేసుకొని ఉపాధ్యాయులు ఎన్నికల విధులకు హాజరు కావడం జరిగింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు అదేవిధంగా పోలీస్



శాఖ పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే చాలావరకు అధికార పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరించారని విషయం ఇటీవలనే చాలాచోట్ల చర్చ జరిగినట్లు తెలుస్తుంది. సాధారణంగా పోలింగ్ సందర్భంగా ఎన్నికల నిబంధనలకుమేర పోలీస్ స్టేషన్లో ప్రొసీడింగ్ ఆఫీసర్ నిర్ణయమే అధికంగా పనిచేస్తుంది ఆ తర్వాత పిఓ పై ఆర్ ఓ ఉంటారు కానీ ఎక్కువ శాతం పిఓ పైనే పోలింగ్ ఆధారపడి ఉంటుంది ఓటర్ తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ స్టేషన్కు వచ్చినప్పుడు ఓటర్ ఏదో ఒక గుర్తింపు కార్డును అనేది తప్పనిసరిగా కలిగి ఉండాలి అయితే ఎందుకు ప్రొసిడింగ్ అధికారి తన నిర్ణయంతో ఎలాంటి గుర్తింపు కార్డు లేకుండా కేవలం ఎన్నికల కమిషన్ ఇచ్చిన స్లిప్పులతో కూడా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించవచ్చు ఈ నేపథ్యంలో పిఓ ఆయా పోలింగ్ పరిధిలో గల పరిస్థితిని బట్టి తనకు ఏమాత్రం అవకాశమున్న ఎలాంటి గుర్తింపు కార్డు లేనప్పటికీ ఓటింగ్ పాల్గొనే అవకాశం కల్పించవచ్చు ఇదే సందర్భంలో గుర్తింపు కార్డు లేదని ఓటింగ్ అనుమతి ఇవ్వడం జరిగేదనే గట్టి నిబంధనలతో కూడా ఓటింగ్ అవకాశం కల్పించకుండా చేయవచ్చు. ప్రస్తుతం 2024 సాధారణ ఎన్నికల్లో ఈ విషయాన్ని స్పష్టంగా గుర్తించవచ్చు జిల్లాలో జరిగిన అనేక నియోజకవర్గాల పరిధిలో ప్రభుత్వం అనుకూలంగా ఉన్నచోట పిఓలు గుర్తింపు కార్డులలో లేనిదే ఓటింగ్ అవకాశం కల్పించలేని పరిస్థితి అనే నియోజకవర్గాల లోని పోలింగ్ స్టేషన్లో తలెత్తింది. ప్రభుత్వం వ్యతిరేకం ఉన్న కొన్నిచోట్ల ఎలాంటి గుర్తింపు కార్డు లేకపోయినా ఓటు అవకాశం కల్పించారు ఇలా ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ వ్యతిరేకంగా వ్యవహరించాలా అనుకున్నప్పుడు తమకు నచ్చిన విధంగా అమలు చేయడం జరుగుతుంది అంటే ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్న పోలింగ్ స్టేషన్లో ప్రభుత్వ వ్యతిరేక అధికంగా ఉంది అనుకున్నప్పుడు ఎలాంటి నియమ నిబంధనలు అనగా గుర్తింపు కార్డు లేకుండా కేవలం ఓటర్ల స్లిప్పులు ఉంటే చాలు ఓటింగ్ అనుమతించారు ప్రభుత్వానికి అనుకూలంగా ఓటింగ్ ఉందనే పోలింగ్ స్టేషన్లో గుర్తింపు కార్డు ఉంటేనే ఓటింగ్ అనుమతిస్తుంది తక్కిన వారికి అవకాశం ఇవ్వడం లేదు ఇలాంటి సందర్భాల్లో పోలీసుల సైతం తమ వంతు ప్రభుత్వం వ్యతిరేకతను వ్యక్తం చేస్తూ గుర్తింపు కార్డు లేని వారిని తక్షణమే పోలింగ్ స్టేషన్ పరిధి నుంచి బయటకు పంపించే కార్యక్రమాలు అధికంగా చేశారు దీంతో ప్రభుత్వం పై ఉద్యోగులు ఉపాధ్యాయులు అదేవిధంగా పోలీసులు తమ కసిని బాగా తీర్చుకున్నట్లు జిల్లా వ్యాప్తంగా ఆయా ఉద్యోగ వర్గాల్లో చర్చ సాగుతుంది దీన్నిబట్టి చూస్తే ఎన్నికల్లో ఎవరు పుట్టి మునిగింది అనేది తేలాలంటే జూన్ 4 వరకు ఆగాల్సిందే.

# శభాష్ పోలీస్



మాచర్ల ప్రతినిధి, మేజర్‌న్యూస్

మాచర్ల నియోజకవర్గం లో గత కొన్ని రోజులుగా జరుగుతున్న గొడవలు, కొట్లాటలు అదుపు చేయడంలో పోలీసులు సఫలమయ్యారు. నియోజకవర్గంలో గొడవలు, దాడులు పరిస్థితి చేయి దాటుతున్న తరుణంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి కేంద్ర బలగాలు అయినటువంటి సిఐఎస్ఎఫ్, ఆర్ ఏ ఎఫ్, రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు మాచర్ల లో తిష్ట వేసి మొదటగా 144 సెక్షన్ ను అమలు చేశారు దానిలో భాగంగా దుకాణాలు అన్ని మూయించారు. అల్లరి మూకలు రోడ్లపైకి రాకుండా, గుంపులుగా ప్రజలు తిరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. వచ్చే పోయే ప్రతి వాహనాన్ని తనిఖీలు నిర్వహించారు. ఎక్కడ అవాంఛనీయకటనలు జరగకుండా రాజకీయ నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. రాత్రులు కూడా ఎవరు రోడ్లపైకి రాకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. గత కొన్ని రోజులుగా పోలీసులు తీవ్రంగా శ్రమించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. దీనిపై నియోజకవర్గ ప్రజలు పోలీసుల తీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సీఐ ఆధ్వర్యం లో కార్టన్ సెర్చ్



నూజెండ్ల, మేజర్‌న్యూస్

మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో సీఐ సుధాకర్ మరియు ఎస్ ఐ లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కార్టన్ సెర్చ్ నిర్వహించారు. గుంటూరు సౌత్ కోస్టల్ ఐజి ఉత్తర్వులు మేరకు శనివారం కార్టన్ సెర్చ్ నిర్వహించినట్లు సిఐ తెలిపారు. గ్రామం కొత్త వ్యక్తులు మరియు అనుమానాస్పద వస్తువులేవైనా ఉంటే తమకు సమాచారం తెలియజేయాల్సిందిగా ప్రజలను కోరారు,అల్లర్ల కు పాల్పడే వాళ్ళ పై కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ సుధాకర్ మరియు ఐనవోలు ఎస్ఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ముప్పాళ్ల లో పిడుగుపాటుకి రైతు మృతి





ఈపూరు, మేజర్‌న్యూస్

మండలంలోని అరేపల్లి ముప్పాళ్ల గ్రామంలో పిడుగుపాటుకు రైతు మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది.గ్రామానికి చెందిన కర్రి హనుమంతరావు(40)పశువులను మేపడం కోసం గేదెలు పొలం కి తోలుకొని వెళ్ళాడు.సాయంత్రం సమయంలో ఉరుములు,మెరుపులు వస్తుండగా సమీపంలోని నరసింహ స్వామి ఆలయంలోకి పరిగెత్తడానికి ప్రయత్నించాడు.ఆలయంలోకి వెళ్ళుతున్న సమయంలో పిడుగుప డటంతో కింద పడి మరణించాడు.మృతునికి భార్య,ఇరువురు కుమార్తెలు సంతానం ఉన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం

నూజెండ్ల, మేజర్‌న్యూస్

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఎంపీపీ మేడం జయరా మిరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి టీ. వీరభద్రాచారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచు లు, ఆయాశాఖల అధికా రులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## అయినవోలులో ఆరాధన మహోత్సవం



నూజెండ్ల, మేజర్‌న్యూస్

మండలంలోని అయినవోలు గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 38వ ఆరాధన మహోత్సవాలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఆరాధనోత్సవాలలో భాగంగా తెల్లవారు జాముననే ప్రజలు స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గణపతి పూజ, పుణ్యాహ వచనం, ధ్వజారోహణ కార్యక్రమాలను భక్తి శ్రద్ధ లతో నిర్వహించారు. దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ గావించారు.ఈ కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త ములకా యోగయ్య కుమారులు వెంకటేశ్వర్లు, చిన్న వెంకటేశ్వర్లు( చిన్నోడు), శ్రీనివాసరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# చర్చి బ్యాంకు డిపాజిట్ బాండ్లు మీ దగ్గరికి ఎలా వచ్చాయి

- జాన సుందర్రావు



వినుకొండ, మేజర్‌న్యూస్
పట్టణంలోని ఏ బీ ఎం ఆస్తుల అమ్మకాలుపై వైసిపి శాసనసభ్యుడు బొల్లా బ్రహ్మనాయుడు, అనుచరుల హస్తం ఉందని క్రిస్టియన్ ప్రాపర్టీ పీఏబీసీ సిహెచ్ జాన్ సుందర్ రావు ప్రకటన ద్వారా తెలియజేసారు.ఏ బీ ఎం కాంపౌండ్ లో గత 70 సంవత్సరాల నుండి మూడు తరాలుగా సొసైటీ స్థలాలు ఏ బీ ఎం మిషనరీ దొరలు ఒరిజినల్ ఓనర్స్ నుండి1956 లో రిజిస్ట్రేషన్ చేయించుకుని,100 కుటుంబాలు 1974లో ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ ఆఫ్ బాప్టిస్ట్ చర్చ ఏర్పాటైనప్పటినుండి ఇంత స్థలాలకు కొనుగోలు చేసి 40 సంవత్సరాల నుండి అనుభవించుచున్న 200 కుటుంబాలు వారి ఆస్తులను 22 1బి కింద నిషేధిత జాబితాలో చేర్చి 2011 నుండి ఆస్తులు అమ్ముకోవడానికి వారసత్వ బదిలీ చేయడానికి వీలుకాక దాదాపు 300 కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారు.అమరావతి హైకోర్టు ఉత్తర్వులు రిట్ నెంబర్ 40563/ 2017లో ఆస్తి హక్కు దారులు ఫైల్ చేయగా ఏ బీ ఎం కాంపౌండ్ లోని ఆస్తులన్నిటిని నిషేధిత జాబితాల నుండి తొలగించినారు.అయినప్పటికీ గత ఐదు సంవత్సరాలలో కాంపౌండ్ లోని సొసైటీ ఆస్తులన్నిటిపై బొల్లా బ్రహ్మనాయుడు ఎమ్మెల్యేగా తన మోకాలు అడ్డిపెట్టి ఈరోజు వరకు ఇండ్ల ప్లానులు మంజూరు కాకుండా మరియు బ్యాంకు లోన్లు ఆపించడం జరిగింది.చాలామంది ఇబ్బందిలకు గురవుతున్నారు. బొల్లా బ్రహ్మనాయుడు నరసరావుపేటలోని హోర్డు మహిళా జూనియర్ కళాశాల ఎదురుగల పీఏబీసికి చెందిన సర్వే నెంబర్ 15 44 లో 30 సెంట్లు స్థలాన్ని అతి తక్కువ ధరకు కొన్నారు.వారు మద్రాసు హైకోర్టు కోర్టు ధిక్కరణ కేసులో ఇరుక్కున్నారు. కొన్నవారు రిజిస్ట్రేషన్ చేసినవారు కోర్టుపాలై కౌన్సిల్ డాక్యుమెంట్ 12101/2005 చేసి కోర్టు కేసు నుండి బయటపడి తదుపరి తిరుమల డైరీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ పేరున అమెరికన్ ఫారిన్ మిషన్ సొసైటీ నుండి పవర్ ఆఫ్ అటార్నీ పొంది 29.79 లక్షలకు కొనుగోలు చేసి తిరుమల డైరీ పేరు మీద కు మార్చుకొన్నారు. ప్రస్తుతము దాని విలువ 15 కోట్ల రూపాయలు.నరసరావుపేటలో ఆస్తికా జేసి వినుకొండలో కాంపౌండ్ లోని ఆస్తులు కాపాడతానని ప్రగాల్భాలు పగులుకుతూ చర్చిలో ని తన అనుచరులను రెచ్చగొట్టి 15 సంవత్సరాల క్రితం లగడపాటి వెంకటరావు కొనుగోలు చేసి వారు ఆధీనంలో ఉన్న భూమి లో సర్వేనెంబర్ 364లో అక్రమంగా సిలువ భాతించినాడు. ఇది ఎంతవరకు సబబు అని గత ఐదు సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న బొల్లా బ్రహ్మనాయుడు ఎమ్మెల్యేగా సమాధానము చెప్పవలసిందిగా ఆయన బహిరంగ లేక రాశారు.తిరుమల డైరీ నరసరావుపేట పేరున మీరు రిజిస్టర్ చేయించుకున్న 30 సెంట్ల పిఎబిసి ఆస్తిని తిరిగి నరసరావుపేట టౌన్ చర్చికి అప్ప చెప్ప గలరా.వినుకొండ ఈ టీబీసీ చర్చి నందు మీరు ఏర్పాటు చేసిన కమిటీ వారు 20 లక్ష లు చర్చి సొమ్మును డ్రా చేసి కాజేసి ముఖం చాటేశారు.ఆడబ్బులు పోలీసుల ద్వారా చర్చ జరిపి చర్చికి తిరిగి ఇప్పిస్తారా,లేక మీరు ఆ నగదు చర్చి ఎకౌంటుకు కడతారా అన్నారు.మీరు చర్చి పాలక వర్గ నిర్వహణలో చొరబడి చర్చికి సంబంధించి 30 లక్షల పైబిలుకు బ్యాంకు ఫిక్స్ డిపాజిట్ బాండ్స్ చర్చి పాలకవర్గానికి అప్ప జెప్పి మీరు తప్పుకుంటారా అన్నారు.అవి మీ వద్దకు ఎట్లా చేరినవి,మీ దగ్గర ఎందుకు ఉంచుకున్నారు. వివరించాలని డిమాండ్ చేశారు.

## ఎన్డీయే ప్రభుత్వం వస్తే వైసీపీ నేతల పరిస్థితి ఏంటి..?

- టీడీపీ రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్



సత్తెనపల్లి,మేజర్ న్యూస్:
నియోజకవర్గంలో అంబటి రాంబాబు అలజడులు సృష్టించినా అదరకుండా సత్తెనపల్లి ప్రజలు కన్నా లక్ష్మీనారాయణ గెలుపు కోసం సంయమనం పాటించి కన్నా నాయకత్వాన్ని ప్రజలు కోరుకున్నారు. అంబటి రాంబాబు ఎన్నికల్లో అలజడులు సృష్టించినా, దాడులు దౌర్జన్యాలతో విధ్వంసాలు సృష్టించి అమాయకుల రక్తం చిందించినా అదరకుండా బెదరకుండా బారులు తీరి మరీ కన్నా లక్ష్మీ నారాయణను విశ్వసించి ఓటువేశారని పేర్కొన్నారు. సత్తెనపల్లిలోనే కాదు రాష్ట్రంలో జగన్ పార్టీ దాడులకు ఓటర్లు భయపడకుండా భారీ స్థాయిలో ఓటింగ్‌లో పాల్గొనడం వైసిపికి చెంపపెట్టు అని అన్నారు.సత్తెనపల్లిలో పెట్రో బాంబులు దొరకడం అంబటి రాంబాబు ఏ స్థాయిలో విధ్వంసాలకు సిద్ధమయ్యారో నిదర్శనమన్నారు. సత్తెనపల్లిలో జరిగిన ఘర్షణలకు మరియు పెట్రో బాంబులకు అంబటి రాంబాబుని అదుపులోకి తీసుకుని సిట్ విచారణ చేపట్టి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.సిట్ అనగానే పిన్నెల్లి సోదరులు పారిపోయినట్లు ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే సిబిఐ సిఐడి అనగానే ఎంతమంది వైసిపి నేతలు పారిపోతారో చూడాలి అని ఎద్దేవా చేశారు.సత్తెనపల్లిలో కన్నా గెలుపు ఖాయమని రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం కూడా ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.జగన్ దురాశ వైసిపి నేతల దుర్మార్గాలే వారి ఓటమికి కారణమని రాష్ట్రంలో వైసిపి పార్టీ ఉండదని కొర్రపాటి తెలిపారు.

# శ్రీరామకృష్ణ సేవా సమితి వారి అనేక సేవా కార్యక్రమాలు





మాచర్ల ప్రతినిధి, మేజర్‌న్యూస్
మాచర్ల పట్టణంలోని శ్రీ రామకృష్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఏప్రిల్ నెలలో 10వ తరగతి పరీక్షలు రాసినటువంటి విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా పాలిటెక్నిక్ మరియు ఏపీఆర్జేసీ కోచింగ్ ఇవ్వడం జరిగిందని, విద్యార్థులు అందరూ మంచి ర్యాంకులు సాధించారని, వారికి మంచి కాలేజీల్లో సీట్లు వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి అని శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ సేవా సమితి ద్వారా మరెన్నో మంచి కార్యక్రమాలు కూడా చేస్తున్నామని అందులో భాగంగా మేము మే ఒకటో తారీకు నుండి ఉచిత కంప్యూటర్ శిక్షణ కొనసాగిస్తున్నామని, పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు కూడా ఉచిత శిక్షణ అందిస్తున్నామని, ఈ మండు వేసవిలో పల్లెల నుంచి పట్నాలకు వచ్చే ప్రజల కొరకు ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం చేస్తున్నామని, అంతేకాకుండా ఉచిత నారాయణ సేవలో భాగంగా రోజుకు మూడు పూటలు నిత్యాన్నదాన కార్యక్రమం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇన్ని మంచి పనులు చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భయం గుప్పిట్లో గ్రామాలు

### కంటిమీద కునుకు లేకుండా బిక్కు బిక్కు మంటూ గడుపుతున్న ప్రజలు

మాచర్ల, మేజర్‌న్యూస్: మాచర్ల నియోజకవర్గంలో జరుగుతున్న అల్లర్ల కారణంగా నియోజకవర్గ ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జరిగిన గొడవలు, ఘర్షణలు ముదిరి పాకాన పడుతున్నాయి. ఈనెల 14వ తేదీన మాచర్ల నియోజకవర్గంలోని కారంపూడిలో జరిగిన దాడిని చూసి ప్రజలు భీతావహులవుతున్నారు.ప్రతి గ్రామంలో అదే విధంగా అల్లరి మూకలు దాడులకు పాల్పడతారనే ఉద్దేశంతో టిడిపి శ్రేణులు కాపలా కూర్చొని బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు. ఏ క్షణం ఎటువైపు నుండి ఎవరు వస్తారో అని భయంతో కర్రలు రాళ్లు సిద్ధం చేసుకొని నిద్ర లేకుండా పడిగాపులు కాస్తున్నారు. గ్రామానికి వచ్చే రహదారుల్లో కొన్ని ప్రాంతాలలో కరెంటు తీగలు అమర్చి గ్రామాలలోకి ప్రవేశించే మార్గాల వెంబడి ఊరి వెలుపలకు వచ్చి పొలాలో చీకట్లో గడుపుతున్నట్లు సమాచారం.ఇలా ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నియోజకవర్గంలో ఓవైపు పెద్ద ఎత్తున పోలీసు బలగాలు మోహరించి ఉన్నప్పటికీ వారు ప్రతి గ్రామానికి వెళ్లే అవకాశం లేనందున గ్రామస్తులే రాత్రివేళల్లో సైనికుల్లా మారుతున్నారు.

# గెలుపుపై ఎవరి ధీమా వారిది





పెదకూరపాడు, మేజర్‌న్యూస్
గత సోమవారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగియడంతో అధికార పార్టీ నేతలు అలాగే ప్రతిపక్ష కూటమి నేతలు గెలుపు పై ఎవరికీ వారే ధీమాగా ఉన్నారు. అధికార పార్టీ నేతలు సంక్షేమ పథకాల వల్లే భారీ మెజార్టీతో గెలుస్తామని బహిరంగ చర్చించుకుంటున్నారు. అలాగే కూటమినేతలు సైతం ప్రజలు మార్పు కోరుతున్నారు. పెదకూరపాడు అభివృద్ధి కోసం సైలెంట్ గా 6గంటలకు వచ్చి పోలింగ్ బూతుల వద్ద వేచి ఉండి కూటమినేతలకు ఓటు వేశారని కూటమి నేతలు భావిస్తున్నారు. అలాగే అధికార పార్టీ నేతలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలు అధికార పార్టీకి ఓటు వేశారని భావిస్తున్నారు. లోపల మాత్రం ఓటమి భయం వెంటాడుతుంది. పెదకూరపాడు నియోజకవర్గ ఐదు మండలాల్లో మొత్తం ఓటర్లు 232,453 మంది ఉన్నారు .ఇందులో పురుషులు 1,13395 మంది ఉండగా స్త్రీలు 101939 మంది ఇతరులు 16 మంది ఉన్నారు ఈ సార్వత్రిక ఎన్నికల్లో లక్ష 10883 మంది పురుషులు105469 స్త్రీలు ఇతరులు ఐదుగురు మొత్తం207307 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. నియోజకవర్గంలో 89% ఓటింగ్ నమోదు అయినట్లు గతం కంటే ఈసారి ఓటింగ్ శాతం పెరిగినట్లు అధికారులు తెలుపుతున్నారు. ఈ ఓటింగ్ నమోదు ఎక్కువ కావడంపై అధికార పార్టీ నేతలు సంక్షేమ పథకాలపై ఎక్కువ శాతం ఓటింగ్ నమోదయిందని భావిస్తున్నారు. అలాగే ప్రభుత్వ వ్యతిరేకంగా ఓటర్లు ఎక్కువమంది ఉపయోగించుకున్నారని కూటమినేతలు భావిస్తున్నారు. ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గలో కులాల ప్రాతిపదికన ఆయా కులాలలో ఎక్కువ ఎక్కువ ఓటర్లు వినియోగించుకున్నారని ఒకే పార్టీకి ఎక్కువ మగ్గు చూపారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పెదకూరపాడు నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లిం మైనార్టీలు ఎక్కువ శాతం కూటమి అభ్యర్థి వ్యతిరేకంగా అధికార పార్టీ వైపే మాకు చూపారని విశ్లేషకులు భావిస్తున్నారు. ముస్లిం మైనార్టీలు ఓట్లు 23 వేలకు పైగా నియోజకవర్గంలో ఉన్నారు. వీరిలో 60 శాతం పైగా అధికార పార్టీ వైపే మొగ్గు చూపిస్తున్నారని తెలుస్తుంది అలాగే ఎస్సీ ఎస్టీ రెడ్డి క్రిస్టియన్స్ సామాజిక వర్గం ఎక్కువ శాతం వైసీపీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఇతర కులాలవారు కూటమిఅభ్యర్థికి ఓట్లు వేసినట్లు తెలుస్తుంది. అయితే ఇతర కులాలవారు కొందరు మార్పు కోసం ఓటు వేసినట్లు మరికొందరు అధికార పార్టీ వైపు మొక్కు చూపిస్తున్నట్లు తెలుస్తుంది ఏదేమైనాప్పటికీ ఇద్దరు నేతలు గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనాప్పటికీ గెలుపు పై ఆ అభ్యర్థులకు గెలుపుపై బయట ధీమా ఉన్న లోపల ఓటమి భయం ఉన్నట్లు తెలుస్తుంది. అయితే అటు వైసిపి పార్టీ నేతలు మేము గెలుస్తామని ధీమాగా ఉండగా కూటమి మేం గెలుస్తామని కూటమి కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ చెప్పుకుంటున్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆశించిన స్థాయిలో ఓట్లు పడవని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రధాన పార్టీలైన వైసిపి కూటమి పార్టీల నేతల మధ్య ప్రధాన పోటీ ఉందని భావిస్తున్నారు. అటు అధికార పార్టీ నేతల భవితం కోటమినేతల భవితం బయటపడనుంది అయితే పెదకూరపాడు నియోజకవర్గ ఏర్పడి నానాటికి అసెంబ్లీ ఎన్నికల జరగగా ఎప్పుడు లేని విధంగా ఈ ఎన్నికల్లో ఇద్దరు బంధువుల మధ్య పోటీ నెలకొంది అధికార పార్టీ వైసీపీ తరఫున నంబూరు శంకర్రావు పోటీలో ఉన్నారు తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ పోటీలో ఉన్నారు వచ్చే నాలుగవ తేదీన జరిగే కౌంటింగ్ లో ఎవరు గెలుపు పొందుతారు భవిష్యత్తు తేలాల్సి ఉంది అయితే ఈ ఇద్దరు బంధువుల పోటీ పడడం ఇదే మొదటి సారి అని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# DSC/TET ENGLISH PREPARATION PLAN

**టెట్, డిఎస్‌సి పరీక్షల ప్రిపరేషన్‌లో భాగంగా ఇంగ్లీష్‌లో వివిధ టాపిక్‌లు, వాటి వెయిటేజ్‌ల వివరాలు, వివిధ విభాగాల నుంచీ ఎలాంటి ప్రశ్నలు వస్తున్నాయో గత వారం తెలుసుకున్నాం. మెథడాలజీలో వివిధ అంశాల వివరాలు ఈ వారం తెలుసుకుందాం..**

## METHODOLOGY :

### 1. Aspects of English :

ఈ unit లో history of english, family of languages, old, middle, modern English periodsలో జరిగిన మార్పులు, English stabilize కావటానికి దోహదపడిన మార్గాలు, nature of language, importance of english as a second language, principles of learning english i.e. behaviourists, cognitivists, psycholinguists, learning stages, important definitions, problems of learning english అంశాలను సన్నద్ధం కావాల్సి ఉంది.

**1. Macaulay wanted a class of people who should be :** (TS-TRT-2018)
1. British in blood and colour, but English in taste and in opinions.
2.British in taste and in opinions, but foreign in blood and colour.
3. Indian in blood and colour, but English in taste and in opinion.
4. Indian in blood and colour,taste and in opinion.
Answer : 3

**2. With the word 'the', 'earth', 'is' and 'round', we can make a statement - The earth is round and a question - "Is the earth round"?**
**The property of language mentioned here is :**
1. Culture and Transmission
2. Duality of structure
3. arbitariness 4. Creativity.
Answer : 2

### 2.Objectives of Teaching English :

అభ్యర్థులు ఈ టాపిక్‌లో functions of English in Education, Government Polices on teaching English, NCF-2005, CFTE-2006, NCFTE-2009, Objectives of Teaching English etc., అంశాల గురించి వివరంగా సన్నద్ధం కావాలి.

**1. NCERT was established in :**
1. 1961 2. 1971
3. 1963 4. 1973.
Answer : 1

### 3. Phonetics :

ఎక్కువ మంది అభ్యర్థులు క్లిష్టంగా, చదివేటపుడు అసహనానికి గురయ్యే టాపిక్ ఇది. ఇందులో clarity, fluency basic elements, phonemes, symbols, speech organs, consonant sounds, voiced, unvoiced, vowel sounds, single vowels, diphthongs, short vowel sounds, long vowel sounds, articulation of consonants, syllables, syllabification, silent letters, stress, intonation, rhythm, phonetic script etc., అంశాల పైన దృష్టి సారించాలి.

**1. Identify the word that has correct stress :** (TS - TET -2022)
1. Pi'votal 2. Vola'tile
3. 'diplomacy 4. Oppor'tunity.
Answer :1

### 4. Language Skills :

ఈ కాన్సెప్ట్‌లో LSRW Skills లోని ఏయే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలో తెలుసుకుందాం. Types of listening, hearing, listening తేడా, listening activities, speaking, speaking - activities, reading, factors of **hamper** speed, factors which help to read faster, types of reading, technique of reading, synthetic method, analytic methods, graphic reading, mechanics of writing, techniques of developing correct spelling, organization of writing, qualities of good handwriting, reference skills, use of dictionary and thesaurus తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించాలి.

వీటితో పాటు graphic skills, psychomotor skills, receptive skills, productive skills ఏవో తెలుసుకోవాలి.

**1. When one is looking up for the departure of the train in the newspaper, one is :** (TS-TET-2016)
1. reading
2. looking for information
3. listening 4. skimming.
Answer : 3

### 5.Approaches, Methods and techniques :


ఈ యూనిట్‌లో approach, method, technique మధ్య తేడాలు, పోలికలు, నిర్వచనాలు, శాస్త్రవేత్తలు గురించి చదవాల్సి ఉంటుంది. S-O-S, Communicative approaches, Grammar Translation method, direct method, child-centered teaching, suggestopedia, total physical response, silent way, west's new method వీటియొక్క features, limitations, advantages మరియు techniques-their usages మీద పూర్తి అవగాహనతో పరీక్షకి సన్నద్ధం కావాలి.

**1. The General Service list of English words (GSL) is associated with :**
1. Bilingual method
2. Grammar Translation method
3. Dr. West's new method
4. Direct method.
Answer : 3

### 6. Teaching of Structures and Vocabulary items :

ఈ యూనిట్లో అభ్యర్థులు content words, structural words, homophones, homonyms, antonyms, synonyms, types of vocabulary i.e., active vocabular, recognition vocabulary, adhoc vocabulary, techniques of teaching vocabulary, functional grammar and usage దృష్టి సారించాలి.

**1.Choose the content word among the following :**
1. An 2. Was
3. Listening 4. To



### 7.Teaching Learning Material :

TLM authentic materials, audio materials, visual materials, audio-visual materials,
English language kit, OHP, computer Aided Instruction, English laboratory - usage మీద దృష్టి సారించాలి. Abbreviations, features కూడా నేర్చుకోవాలి.

**1.Choose the authentic material :**
1. Radio 2. Chalk Board
3. Flash Card 4. Bus ticket.
Answer : 4

### 8. Planning :

ఈ యూనిట్‌లో Planning-uses, long term plans, short term plans, planning progress, micro teaching, principle underlying microteaching, history of microteaching, micro teaching steps, teaching prose, language study, text study, composition, objectives of teaching prose, teaching poetry, objectives of teaching poetry, teaching supplementary readers, preparation of activity packs తదితర అంశాల మీద దృష్టి సారించాలి.

**1.Micro teaching is :** (TS-TET-2016)
1. an approach
2. a technique
3. a method 4. a device
Answer : 2

### 9. Curriculum and Textbook :

ఈ Unit లో భాగంగా అభ్యర్థులు curriculum and Syllabus తేడా, content organization - principles, selection, gradation, need for curriculum, need of a textbook, qualities of a good text book, construction knowledge, implications for curriculum, designing learning experiences, second language acquisition, learning resources textbooks, discourses, writing various discourses i.e., descriptive genre, expository genre, persuasive genre, narrative genre, analysis of a textbook అంశాలపై దృష్టి సారించాలి.

**1. The expanded form of "CD-ROM" is :**
1. Compact disc - Read on Memory
2. Compact disc - Read other memory.
3. Compact disc - Read only memory.
4. Compact disc - Read of Memory.
Answer : 3

### 10. Evaluation :

ఈ యూనిట్‌లో test, measurment, assessment, evaluation కి తేడా గమనించాలి. CCE, Tools and techniques of evaluation, types of evaluation, formative evaluation, summative evaluation and their differences, testing tools for formative and summative evaluations, types of tests i.e., achievement test, proficiency test, diagnostic test, placement test, aptitude test, allotment of marks for formative and summative assessments, assessment of learning, assessment as learning, assessment for learning, scholastic achievement test, Bloom's taxnomy 6 levels, characteristic of good tests i.e., validity, reliability types, testing the language skills, diary entries, portfolio, dialouge journals, blue print అంశాల పట్ల సంపూర్ణ అవగాహన సంపాదించాలి.

**1. The process of determining the changes in behaviour through instruction is :**
1. Test 2. Evaluation
3. Measurement
4. Assessment.
Answer : 2

2. One of the tools of Formative assessment is : TS-TET
1. Conventions of writing.
2. Reading comprehension.
3. Project work
4. Grammar.
Answer : 3



Karthik Nitturu
English Faculty
Anantapur

# నిర్మానుష్యంగా సత్తెనపల్లి పట్టణం




**-వెలవెలబోతున్న వ్యాపార సముదాయాలు**
**-144సెక్షన్ ఎత్తివేయాలంటున్న స్థానిక ప్రజలు**



సత్తెనపల్లి,మేజర్‌న్యూస్: ఎన్నికల నేపథ్యంలో జరిగిన ఘర్షణల కారణంగా నియోజకవర్గ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేసిన సంగతి తెలిసిందే ముఖ్యంగా ముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలో 21 పెట్రో బాంబులు స్వాధీనం చేసుకోవడం నియోజ కవర్గంలో కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే పలు గ్రామాల్లో దాడులకు పాల్పడవచ్చన్న సంకేతాలు ఉండటంతో పోలీసులు ఇంటింటిని తనిఖీలు చేస్తున్నారు అనుమానాలు స్పద వ్యక్తులను విచారణ చేస్తున్నారు మాదల గ్రామంలో భారీగా పోలీసులు మోహరిస్తున్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు అహర్నిశలు శ్రమిస్తున్నారు.నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలకు వెనకాడబోమని హెచ్చరిస్తున్నారు. 144సెక్షన్ అమలు కారణంగా పట్టణంలోని అన్ని వ్యాపార కేంద్రాలను మూసివేయటం జరిగింది. దీనివల్ల వ్యాపారులు అనేక రకాలుగా నష్టపోతున్నారు. సామాన్య ప్రజలు కూడా నిత్యవసర సరుకులకు ఇబ్బందులు పడుతున్నారు.

ఇక్కడ 144 సెక్షన్ అమలు చేసినప్పటికీ వ్యాపార దుకాణాలను తెరుచుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నారు. ముఖ్యంగా చిరు వ్యాపారులు తమ రోజువారి జీవనాన్ని సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఏరోజుకారోజు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే మాకు ఈ చర్యల వల్ల ఉపాధి లేక, ఆహారం లభించగా అలమటిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా 144 సెక్షన్ కారణంగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు, ప్రధాన రహదారులు, వ్యాపార సముదాయాలు అన్నీ కూడా వెలవెలబోతున్నాయి. లాక్ డౌన్ నాటి కాలాన్ని తలపిస్తున్నాయి. తొందరగా ఈ 144 సెక్షన్ ఎత్తివేయాలని ప్రజలందరూ ముక్తకంఠంగా కోరుకుంటున్నారు.

## పల్నాడు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్‌గా శ్యాంప్రసాద్



నరసరావుపేట మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా ఇన్చార్జిగా శ్యాం ప్రసాద్ పదవి బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ గా శివశంకర్‌న పనిచేసిన శివశంకర్‌ను ఎన్నికల కమిషనర్ ఉత్తర్వుల మేరకు బదిలీపై వెళ్లారు. ప్రభుత్వ ఆదేశాలు వచ్చేవరకు జాయింట్ కలెక్టర్‌గా ఉన్న శ్యాం ప్రసాద్‌ను ఇంచార్జ్ కలెక్టర్గా నియమించడం జరిగిందని తెలిపారు.


## పల్నాడు జిల్లా కొత్త ఎస్పీగా మల్లికాగార్గ్



పల్నాడు జిల్లా క్రైమ్ మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా కొత్త ఎస్పీగా మల్లికా గర్గ్ నిమతలయ్యారు ఇప్పటివరకు పనిచేసిన బిందుమాధవ్ను ఎలక్షన్ కమిషన్ బదిలీ చేసిన సంగతి తెలిసిందే. కాగా మల్లికాగర్గ్ గతంలో కృష్ణాజిల్లా ఎడిషన్ ఎస్పీగా ప్రకాశం, అనంతపురం, తిరుపతి జిల్లా ఎస్పీగా పనిచేశారు. ఈమె పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఐపిఎస్ అధికారిని బదిలీపై పల్నాడు జిల్లాకు రానున్నారు.

## నారా చంద్రబాబునాయుడుని కలసిన యరపతినేని

గురజాల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని హైదరాబాదులోని వారి నివాసం నందు గురజాల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు శనివారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తుందని, అలాగే గురజాల నియోజకవర్గంలో కూడా మంచి మెజారిటీతో గెలుపొందుతానని యరపతినేని చంద్రబాబునాయుడుకి వివరించడం జరిగింది. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొందటానికి ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, కృషి చేశారని, అలాగే టిడిపి,బిజెపి, జనసేనా పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ గెలుపొందటానికి బాగా కృషి చేశారన్నారు. ఎన్నికల రోజున పోలింగ్ ప్రశాంతంగా జరగకుండా, బ్యాలెట్ బాక్సులను ధ్వంసం చెయ్యడానికి వైసిపి నాయకులు చేసిన అనేక ప్రయత్నాలను, దాడులను ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు అన్ని ప్రాంతాల్లో సమర్ధవంతంగా ఎదుర్కొన్న విషయాన్ని చంద్రబాబునాయుడుకి యరపతినేని వివరించడం జరిగిందన్నారు.



## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్





నరసరావుపేట మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఈవిఎం, వివిప్యాట్ లు భద్రపరచిన జే ఎన్ టీ యు ఇంజనీరింగ్ కాలేజీ లో స్ట్రాంగ్ రూమ్ ప్రాంతాలను శనివారం జిల్లా ఇంచార్జి కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, అదనపుఎస్పీ ఆకస్మికంగా తనిఖీలు చేసి, భద్రతాపరమైన అంశాలలో సిబ్బందికి తగిన సూచనలు సలహాలు మరియు ఆదేశాలు జారీచేశారు. ఈసందర్భంగా సంబంధిత లాగ్ బుక్ లో సంతకాలు చేశారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్ఠ భద్రతా విషయంలో ఈవిఎంలు, వివిప్యాట్ ల సురక్షిత తదితర అంశాలపై అదనపు ఎస్పీతో కలిసి కార్యాచరణ రూపొందించామన్నారు. జిల్లాకు చెందిన 7 అసెంబ్లీ, 1 పార్లమెంటు నియోజక వర్గాలకు సంబంధించి పోలింగ్ అయిన బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివిప్యాట్స్ అత్యంత జాగ్రత్తగా భద్రపరచడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా ఎన్నికల ప్రవర్తనా నియమావళి కాలంలో ఆయా ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక సంఘటనలపై అధనపు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ హింసకు సంబంధించిన ఏదైనా సంఘటనకు స్పందించే క్రమంలో ప్రజలు, మీడియా, సంయమనం పాటించడం అత్యంత కీలకమన్నారు. ఈ విషయంలో ప్రతిఒక్కరూ బాధ్యతతో వ్యహరించాలన్నారు. ఇటువంటి సంఘటనలు జరిగిన సందర్భంలో సామాజిక బాధ్యతతో వ్యవహ రించాలని అధికారులకు ముందస్తు సమాచారం అందించాలని కోరారు. అదే విధంగా జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేవరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంద న్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూము వద్ద విధి నిర్వహణలో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ లో వద్ద అప్రమత్తపుతో విధులు నిర్వహించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ప్రాంతాలలో మూడు అంచెల భద్రత ను ఏర్పాటు చేసి, సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసినట్లు, స్ట్రాంగ్ రూమ్ చుట్టు పక్కల 144 సెక్షన్ అమలులో ఉన్నదని ప్రజలు ఎవరు సదరు కాలేజీ చుట్టుపక్కల సంచరించరాదని హెచ్చరించారు. వీరి వెంట నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు డిఎస్పీ తదితరులు పాల్గొన్నారు.